# భారతదేశం - ఐక్యరాజ్య సమితి - ప్రపంచ సమస్యలు

1. బంగ్లాదేశ్ ఏర్పడిన సంవత్సరం ____
2. పూర్వ సోవియట్ సమాఖ్యతో భారత దేశం ఇండో సోవియట్ ఒప్పందంపై సంతకాలు చేసిన సంవత్సరం____.
3. జాతి వివక్షతను కొంత కాలం అనుసరించిన ఆఫ్రికన్ దేశం ____.

4. భారత్-చైనాల మధ్య యుద్ధం జరిగిన సంవత్సరం ____.
5. 'సార్క్'కు రూపకల్పన చేసిన సమావేశం జరిగిన నగరం ____.
6. ఐక్యరాజ్యసమితి ప్రకటన పత్రం రూపొందించిన నగరం ____.
7. ఐక్యరాజ్య సమితి ఆవిర్భవించిన తేదీ____.
8. అంతర్జాతీయ న్యాయ స్థానంలో న్యాయమూర్తుల పదవీ కాలం ____.
9. భారత దేశంలోని అడవులు, ప్రపంచంలోని అడవుల వైశాల్యంలో____శాతం మాత్రమే.
10. ప్రస్తుత ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి ___.
11. బాండుంగ్ సమావేశం జరిగిన సంవత్సరం ___
12. నూతన అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థను ప్రతిపాదిం చిన సమావేశం ____ నగరంలో జరిగింది.
13. విల్లీ బ్రాంట్ కమిషన్ నివేదిక వెలువడిన సంవత్సరం ____.
14. అంతర్జాతీయ మానవ హక్కుల ప్రకటనను విడుదల చేసిన సంవత్సరం ____.
15. 'ప్రపంచ మానవ హక్కుల దినం' ____ .
16. భారతదేశ విదేశీ విధానం____.
17. ఐక్యరాజ్య సమితి ప్రధాన కేంద్రం ___ నగరంలో ఉంది.
18. భారతదేశ విదేశీ విధాన ప్రధాన రూపశిల్పి ___.
19. అంతర్జాతీయ న్యాయ స్థానాన్ని ____ దేశంలో నెలకొల్పారు.
20. ____ దేశాల మధ్య సహకారాన్ని పెంపొందిం చడానికి సార్క్‌ను నెలకొల్పారు.
21. అంతర్జాతీయ న్యాయస్థానం ____ నగరంలో ఉంది.
22. 1965లో జరిగిన భారత్ ____ యుద్ధంలో అమెరికా తటస్థంగా ఉంది.
23. పూర్వ సోవియట్ రాజ్యాల సమాఖ్య విచ్ఛిన్నమైన సంవత్సరం ____.
24. బ్రిటిష్ వారు పాలించిన వలస రాజ్యాల కూటమిని ____ అంటారు.
25. 1983లో కామన్ వెల్త్ కూటమి శిఖరాగ్ర సమావేశం ____నగరంలో జరిగింది.
26. ____ సమస్య భారత్-పాక్ సంబంధాల మధ్య విరోధానికి కారణమైంది.
27. దక్షిణాసియాలో భారతదేశం, తూర్పు ఆసియాలో ____ ఆసియా ఖండంలో ప్రముఖ పాత్ర

వహిస్తాయి.

28. పంచశీల ఒప్పందం (1954) _____ , _____ దేశాల మధ్య జరిగింది.
29. టిబెట్ బౌద్ధ మత గురువు _____, ఆయన అనుచరులు పారిపోయి వచ్చి మన దేశంలో రాజకీయాశ్రయం పొందుతున్నారు.
30. సింకియాంగ్-టిబెట్‌ల మధ్య _____ ప్రాంతంలో చైనా సైనిక మార్గం వేసింది.
31. సార్క్ దేశాల వ్యవసాయ సమాచార కేంద్రాన్ని _____ లో నెలకొల్పారు
32. బాబ్రీ మసీదు విధ్వంస సంఘటన జరిగిన సంవత్సరం _____ .
33. సూయజ్ కాలువ వివాదంలో భారతదేశం _____ దేశం పక్షాన నిలిచింది.
34. అంతర్జాతీయ శాంతి, ప్రాదేశిక సమగ్రతలను పరిరక్షించడం ఐక్యరాజ్య సమితి విభాగమైన _____ మండలి ప్రాథమిక బాధ్యత.
35. భద్రతా మండలిలో తాత్కాలిక సభ్య దేశాల సంఖ్య _____.
36. భద్రతా మండలిలోని శాశ్వత సభ్య దేశాలకు _____ అధికారం ఉంటుంది
37. ఐబీఆర్‌డీని _____బ్యాంకు అని కూడా అంటారు.
38. జాతి వివక్ష సమస్యను ఐక్యరాజ్య సమితిలో మొదటగా ప్రతిపాదించిన దేశం _____.
39. _____ సంస్థలో భారతదేశానికి శాశ్వత సభ్యత్వం ఉంది.
40. అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థను సంస్కరించాలని _____ దేశాలు నూతన అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థను ప్రతిపాదించాయి.
41. సార్క్ దేశాలు తమ ప్రాంతీయ వాతావరణ కేంద్రాన్ని _____ దేశంలో నెలకొల్పాయి.
42. ప్రపంచ జనాభాలోని _____ శాతం ప్రజలు భారతదేశంలో ఉన్నారు.

## జవాబులు

1. 1971; 2.1971; 3. దక్షిణాఫ్రికా; 4. 1962; 5. ఢాకా; 6. శాన్‌ఫ్రాన్సిస్కో; 7. అక్టోబర్ 24, 1945; 8. 9 ఏళ్లు; 9. ఒక; 10. బాన్ కీ మూన్; 11. 1955; 12. ఆల్జీర్స్; 13. 1980;14. 1948;15. డిసెంబర్, 10; 16. అలీన విధానం; 17. న్యూయార్క్; 18. జవహర్ లాల్ నెహ్రూ; 19. నెదర్లాండ్స్; 20. దక్షిణాసియా; 21. ది హేగ్; 22. పాకిస్థాన్; 23. 1991; 24. కామన్‌వెల్త్; 25. ఢిల్లీ; 26. కాశ్మీర్; 27. చైనా; 28. భారత్, చైనా; 29. దలైలామా; 30. ఆక్సాయ్‌చిన్; 31. బంగ్లాదేశ్; 32. 1992; 33. ఈజిప్ట్; 34. భద్రతా; 35. 10; 36. వీటో; 37. ప్రపంచ; 38. భారత దేశం; 39. అంతర్జాతీయ కార్మిక; 40. పేద ; 41. భారతదేశం; 42. 17.